ఈనాడు
హైదరాబాద్
మంగళవారం 9 సెప్టెంబరు 2014 20 పేజీలు

09-09-2014

# హిందీ భాషాభివృద్ధికి కృషి జరగాలి



జ్యోతి వెలిగిస్తున్న ఓజా

**నిజాంపేట, న్యూస్‌టుడే:** హిందీ భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కేంద్ర భూవిజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక శాఖల సంచాలకులు డాక్టర్ డి.డి.ఓజా అన్నారు. ప్రగతి నగర్ పరిధిలోని ఇన్‌కాయిస్‌లో హిందీ వారోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఓజా మాట్లాడుతూ హిందీ భాషాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తోందన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ హిందీ విభాగాధిపతి డాక్టర్ రవిరంజన్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ రోజు వారి కార్యక్రమాల్ని అధికారిక భాష అయిన హిందీలో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌కాయిస్ డైరెక్టర్ షెనాయ్, డిప్యూటీ సీఈవో కె.కె.వి.చారి, హిందీ కమిటీ సభ్యులు ఎస్.నాగేశ్వరరావు, సత్యప్రకాష్, సుప్రీత్, ఆర్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.